# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 22.07.2018 ( ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /57/2018 తేది: 17.07.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మరియు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-31 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచానలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 25-31 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- ఆముదం, కంది మరియు ప్రొద్దుతిరుగుడు పంటలను విత్తుకోడానికి అనువైన సమయం.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) మరియు ఇతర స్వల్ప కాలిక వరి రకాల విత్తనాన్ని నారుమడి పోసుకోవాలి.
- తక్కువకాల పరిమితి గల మొక్కజొన్న రకాలను బోదెలు మరియు సాళ్ళ పద్ధతిలో విత్తుకోవాలి.
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- గత మూడు నాలుగు రోజులలో వర్షాల వలన నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నందున 25-30 రోజుల మొక్కజొన్న పైరుకు పైపాటుగా ఎకరానికి 30-35 కి. యూరియా మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను వేసుకోవలెను.
- గత మూడు నాలుగు రోజులలో వర్షాల వలన నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నందున 15-20 రోజుల ప్రత్తి పైరుకు పైపాటుగా ఎకరానికి 10 కి. యూరియా, 50 కి. డి.ఎ.పి మరియు 10 కి. మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను వేసుకోవలెను.
- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 రోజుల పైరుకు పూయవలెను.
- జోగులాంబ_గద్వాల్, వనపర్తి మరియు మహబూబ్ నగర్ జిల్లాలో జూన్ రెండవ పక్షంలో విత్తిన ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి.
  - పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.
  - దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.

– పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి. పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.

– పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు **1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు ఫిప్రోనిల్ @ 2మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ @ 0.3 గ్రా మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో టమాట, బెండ, వంగ పంటలలో ఆకుమచ్చ తెగులు సోకే సూచనలున్నాయి. నివారణకు, ప్రోపినేబ్ @ 2 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాట, **వంగ** మరియు మిరప నారుమళ్ళలో నారుకుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు, కాపర్-ఆక్సి-క్లోరైడ్ @ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి నేలను తడపాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre(ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 22.07.2018 (Till Sunday morning)**

**BulletinNo.XXIX/57/2018** **Dt:17.07.2018**

During last three days light to moderate rains at most places and heavy rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26-31$^0$C and 19-26$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains may occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 25-31$^0$C and 20-26$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- Take up sowing of Castor, Redgram and Sunflower.
- Take up sowing of paddy nurseries of Telangana Sona (RNR 15048) and other short duration rice varieties.
- Take up sowing of Maize using short duration cultivars in in ridge and furrow method.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- By taking advantage of recent rains, top dress Urea @ 30-35 kg and 10 kg Muriate of Potash per acre for Maize for 25-30 days old crop.
- By taking advantage of recent rains, top dress Urea @ 10 kg, DAP @ 50 kg and Muriate of Potash @ 10 kg per acre for Cotton for 15-20 days old crop.
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in cotton. To prevent the pests, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 days old crop.
- The incidence of Castor Semilooper is noticed in crop sown during 2$^{nd}$ fortnight of June in Jogulamba_Gadwal, Wanaparthy and Mahabubnagar Districts . Monitor the spread of the pest and adopt the following IPM measures
  - Arrange bird perches @ 8-10 per acre
  - To control early instar larvae spray Neem oil @ 5 ml or BT @ 1 g per litre of water.
  - Observe for natural parasitization of *Microplitus* in the field. If noticed, do not spray the chemical
  - Under severe incidence of pests spray Acephate @ 1.5 g or Thiodicarb @ 1.5g per litre of water.

**Vegetables**

- The prevailing weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are favorable for development of leaf spot disease in Bhendi, Tomato, Brinjal. To Control, spray Propineb @ 2g per liter of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies.
- Prevailing weather conditions are congenial for the incidence of Damping-off disease in nurseries of Tomato, Brinjal and Chillies. If noticed, control it by drenching with Copper-Oxy-Chloride @ 3g per liter of water.
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**